క్లుప్తంగా

సామూహిక అక్షరాభ్యాసాలు



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): శ్రీ పంచమిని పురస్కరించుకుని లంబాడీపేటలోని సాయిశ్రీ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో గురువారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరస్వతిదేవి చిత్రపటానికి స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 100 మంది చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసం చేసి అక్షరాలను దిద్దించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులందరికీ స్కూల్ తరఫున పలక, బలపం, బాక్స్, ప్రసాదాలను అందజేశారు.

రాజగోపురం నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న దుర్గాప్రసాద్‌స్వామిజీ, చలసాని ఆంజనేయులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పాలప్రాజెక్టు సమీపంలోని శ్రీహనుమత్ దీక్షా పీఠం రాజగోపుర నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీ, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వసంత పంచమిని పురస్కరించుకుని అభయ వీరాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, తమలపాకులతో పూజ నిర్వహించారు. అనంతరం 108 రోజుల హనుమత్ దీక్షలు గురువారం నుంచి లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన పలువురు భక్తులు పీఠాధిపతి దుర్గా ప్రసాద్ స్వామిజీ చేతుల మీదగా దీక్షలను స్వీకరించారు. కార్యక్రమంలో చైతన్య, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ వితరణ



భవానీపురం(విజయవాడపశ్చిమ): భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపూడి పంచాయతీ పరిధిలోని ఎస్‌కేసీవీ చిల్డ్రన్స్ ట్రస్ట్‌లో అనాథ పిల్లలకు హెల్పింగ్ హ్యాండ్స్ బృందం పిల్లలకు భోజనం తయారు చేసేందుకు అవసరమైన వంట పాత్రలను వితరణ చేసింది. అదే విధంగా పిల్లలకు దుప్పట్లను అందజేసింది. రూ.13 వేలు విలువ చేసే సామగ్రిని బృందం సభ్యులు సురేష్, జి.కృష్ణ ప్రకాష్, పి.రాము, పీవీ ప్రసాద్, రూప్‌కుమార్, కో ఆర్డినేటర్ ఎల్ విజయ జానకిలు ట్రస్ట్ ప్రతినిధి జాన్ వెస్లీకి అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ బృంద సభ్యులు మాట్లాడుతూ.. తాము సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని ఆహారం, దుస్తులతో పాటు విద్యాబుద్ధులను నేర్పుతున్న ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు.

వాసవీ క్లబ్ కమిటీ ప్రమాణస్వీకారం



భవానీపురం(విజయవాడపశ్చిమ): వాసవీ క్లబ్ విజయవాడ విద్యాధరపురం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం విద్యాధరపురంలోని శ్రీకన్యకాపరమేశ్వరి కల్యాణమండపంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ బొడ్డు శ్రీనివాసరావు, జిల్లా గవర్నర్ మిత్తింటి శారద నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వంకాయల పూర్ణచంద్రరావు, కే ప్రవీణ్ కుమార్, కోశాధికారి సముద్రాల పుల్లారావులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పేద మహిళకు కుట్టుమిషన్, పేదలకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే వాసవీ పెన్షన్ పథకం కింద ఆరుగురికి నెలకు రూ.200ల చొప్పున అందచేస్తూ ఇదే విధంగా వారికి ఏడాదిపాటు పెన్షన్ ఇవ్వనున్నామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందిర, జిల్లా కోశాధికారి ఇమ్మిడిశెట్టి సురేష్, సోమిశెట్టి దీప్తి, ఎం.వెంకట జైకిషోర్, సాంబశివరావు, జీఎస్ఎస్ ప్రసాద్, కొత్తమాసు వెంకట పిచ్చయ్య పాల్గొన్నారు. తొలుత గణతంత్ర దినోత్సవం సందర్భంగా వి.పూర్ణచంద్రరావు పతాకావిష్కరణ చేశారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): నియోజకవర్గ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఇంద్రకీలాద్రిపై దేవస్థాన ఘాట్‌రోడ్డులోని ఓం టర్నింగ్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆలయ ఈఓ భ్రమరాంబ ఆవిష్కరించారు. తొలుత దుర్గమ్మ, భరతమాత, గాంధీజీ చిత్రపటాలను పూలమాలలతో అలంకరించారు. అనంతరం ఎస్‌పీఎఫ్ సెక్యూరిటీ, హోంగార్డు సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలయ వేద పండితులు, అర్చకులు, వేద పాఠశాల విద్యార్థులు, ఇంజినీరింగ్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

వీఎంసీలో వేడుకలు

పటమట(విజయవాడతూర్పు): భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నగరపాలక సంస్థ జెండాను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ముందుగా పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వీఎంసీలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 98 మంది సిబ్బంది, అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజ, ఫ్లోర్‌లీడర్ అరవ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు బోయి సత్యబాబు, బాపతి కోటిరెడ్డి, షేక్ రహమతున్నీసా, అదనపు కమిషనర్లు శ్యామల, సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్, సిటీ ప్లానర్ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వించిపేట(విజయవాడపశ్చిమ): మట్టా లాజరస్ నగరపాలకసంస్థ పాఠశాల, టైలర్‌పేట సచివాలయంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ మహిళా అధ్యక్షురాలు మెండి జ్యోతి ఆధ్వర్యంలో టైలర్‌పేటలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిట్టినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలి



గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పక్కన మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు, అధికారులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గొల్లపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా అకాడమీ పాఠశాలలో గురువారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని.. పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి రిటైర్డ్ సీటీఓ ఎం.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా న్యాయవాదులు ఎం.దేవదానం, కెజేఎస్ ప్రకాశరావు, కె.భాస్కరరావు, ఆర్ సత్యనారాయణ, ఆర్.గోపాలం, ఎం.నరసింహారావు, డి.నాగేశ్వరరావు, సంగీతరావు పాల్గొన్నారు. కుమ్మరిపాలెం సెంటర్‌లో కార్పొరేటర్ షేక్ రెహతున్నీసా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సచివాలయ అడ్మిన్లు లక్ష్మణ్, యేబేలు, సెక్రటరీలు ప్రియాంక, షమీన్ పాల్గొన్నారు. భవానీపురం హౌసింగ్‌బోర్డ్‌కాలనీలోని ఆల్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోయేషన్ హాల్‌లో అధ్యక్షుడు అమినిగడ్డ లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు. ఉపాధ్యక్షులు సూరిశెట్టి వెంకటేశ్వరరావు, సందక కృష్ణ, యెనిగళ్ల సుబ్బారావు, షేక్ ఇనయతుల్లా, సభ్యులు పాల్గొన్నారు. గొల్లపూడి పంచాయతీ పరిధిలోని మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో బాషా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. బెజవాడ రాజారావు హైస్కూల్‌లో కరస్పాండెంట్ బెజవాడ రాజారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శ్యామ్‌ప్రకాష్, కె.లక్ష్మీప్రసన్న, మున్నలూరి సుబ్బారాయుడు, కె.అన్నపూర్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అప్పాజీరావు తదితరులు

రైల్వే స్టేడియంలో..

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): రైల్వే స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో డీఆర్‌ఎం శివేంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బిటితో కలిసి ఆర్‌పీఎఫ్ బలగాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్‌పీఎఫ్, ఇతర అధికారులకు డీఆర్‌ఎమ్ నగదు పురస్కారాలు అందజేశారు. ఇళ్లలో నుంచి తప్పిపోయిన పిల్లలను రక్షించి వారి భద్రతకు భరోసా కల్పిస్తున్న ఎస్‌కేసీవీ 1098 చిల్డ్రన్స్ హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్లకు మెరిట్ సర్టిఫికేట్‌లను అందజేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా జాక్ అండ్ జిల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏడీఆర్‌ఎంలు డి.శ్రీనివాసరావు, ఎం.శ్రీకాంత్, సీనియర్ డీపీఓ బాలమురళీధర్, సీఎంఎస్ డాక్టర్ ఎమ్.శౌరిబాల, ఇతర అధికారులు పాల్గొన్నారు. జాక్ అండ్ జిల్ స్కూల్‌లో దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ జయ మోహన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎంఎస్ డాక్టర్ శౌరిబాల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి రైల్వే ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

చిట్టినగర్‌లో..

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పాలప్రాజెక్టు ఆవరణలో చైర్మన్ చలసాని ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎండీ కొల్లి ఈశ్వర బాబు, కృష్ణా మిల్క్ యూనియన్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో డైరెక్టర్ ఎన్.సూర్యారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ పి.తులసీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కేటీ రోడ్డులోని సెయింట్ థామస్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ప్రిన్సిపాల్ రాజుడేవిడ్, ప్రముఖ వ్యాపారవేత్త జూజ రామ్‌చౌదరి, రానా రామ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ సైనికుడు కోసూరి రమేష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంఘ్ కార్యాలయంలో..

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఎంప్లాయీస్ సంఘ్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎడ్ల నాగేంద్రబాబు పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్రరావు, ఆమంచి వెంకటేశ్వరావు, వర్కింగ్ కమిటీ మెంబర్లు డేగల శ్రీనివాస్, రమేష్, బ్రాంచ్ కార్యదర్శులు సుబ్బారావు, సత్యనారాయణ, సుకుమార్, రమణారెడ్డి, మూర్తి, రాజా, శ్యామ్, మహేష్ బాబు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో..

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): 37వ డివిజన్‌లోని సుందరమ్మ హైస్కూల్, గాంధీజీ హైస్కూళ్లలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణలు చేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధి మనోజ్‌కొఠారి, వాసవీ క్లబ్ ఫైన్ విజయం అధ్యక్షురాలు సాధు దుర్గా, కార్యదర్శి సురేఖ పాల్గొన్నారు. 53వ డివిజన్ పరిధిలో మౌలానా ఆజాద్ వీఎంసీ హైస్కూల్, బస్వా అప్పలస్వామి ప్రాథమిక పాఠశాల, స్థానిక సచివాలయాల ప్రాంగణాలతో పాటుగా పలు సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు పుస్తకాలను, మిఠాయిలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం నాగలింగేశ్వరరావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

దేశాభ్యున్నతికి అండగా ఉండాలి

కొత్తపేట హిందూహైస్కూల్ ప్రాంగణంలో కార్యదర్శి కేఎల్వీ మోహనరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సీసీ ఆఫీసర్ బ్రహ్మేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవవందనం చేశారు. విద్యార్థులు దేశాభ్యున్నతికి అండగా ఉండాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు అన్నారు. కేబీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవవందనం అందించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసు ముఖ్య అతిథులుగా హాజయ్యారు. విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్, అధ్యాపకులు కృష్ణ వేణి, విద్యార్థులు పాల్గొన్నారు.



కుమ్మరిపాలెం సెంటర్‌లో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రెహమతున్నీసా



పాలప్రాజెక్టులో వేడుకలు



పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో..



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఈవో భ్రమరాంబ



గొల్లపూడిలో మాట్లాడుతున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్



గణతంత్ర వేడుకల్లో డీఆర్‌ఎం శివేంద్రమోహన్



జెండా వందనం చేస్తున్న కేబీఎన్ ప్రిన్సిపాల్ నారాయణరావు

భవానీ ద్వీపంలో..

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భవానీ ద్వీపంలో నిర్వహించిన వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ద్వీపంలోని యాంఫీ థియేటర్ వద్ద నిర్వహించిన 3కే ఎకో వాక్‌లో కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విజయవాడ నగరంలోని 20 పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఏపీటీఏ డెప్యూటీ సీఈఓ వీ రాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో యువ టూరిజం పేరుతో ప్రతి కళాశాల, పాఠశాలలో క్లబ్‌లను ఏర్పాటు చేసేందుకు టూరిజం శాఖ ముందడుగు వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో పర్యాటక రంగంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌లు రాబోతున్నాయన్నారు. తద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రిపబ్లిక్ డే సందర్భంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు సందర్శకులను అలరించాయి. కార్యక్రమాలను భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ (బీఐటీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బలరామరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ లజ్వంతి నాయుడు పర్యవేక్షించారు.



విద్యార్థినులతో డెప్యూటీ సీఈఓ రాముడు, అసిస్టెంట్ డైరెక్టర్ లజ్వంతి నాయుడు

వాసవీ సేవలు అభినందనీయం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆర్యవైశ్యుల అభ్యున్నతికి వాసవీ – విజయవాడ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వాసవీ విజయవాడ ఆధ్వర్యంలో 62వ వివాహ పరిచయ కార్యక్రమం కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వెలంపల్లి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మూడు దశాబ్దాలుగా వాసవీ విజయవాడ చక్కని సేవలందిస్తుందన్నారు. 62 పర్యాయాలు ఈ విధమైన కార్యక్రమాలను ఉచితంగా నిర్వహించటం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు. సంస్థ అధ్యక్షుడు తేలప్రోలు వీరయ్యగుప్తా మాట్లాడుతూ 1991లో వాసవీ విజయవాడను స్థాపించామన్నారు. అప్పటి నుంచి వివాహ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గురువారం నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రెండు వేల మంది హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు తూనుకుంట్ల శ్రీనివాసు, కార్యదర్శి చిట్టా అమర సుధీర్, కన్వీనర్ జల్లూరి నాగశ్రీనివాసరావు, కోశాధికారి లక్ష్మీనారాయణ, నాయకులు యుపీ పుల్లారావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వెలంపల్లిని సత్కరిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

నృత్య పోటీలు ప్రారంభం

విజయవాడ కల్చరల్: శ్రీ నృత్యకళానిలయం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించే జాతీయ స్థాయి కూచిపూడి, జానపద నృత్యపోటీలు గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలోనూ కౌతా పూర్ణానందం కళావేదికమీద గురువారం ప్రారంభమయ్యాయి. సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో 225 చిన్నారులు పాల్గొన్నారు. పోటీల అనంతరం నిర్వాహకులు చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. నాట్యాచారిణి శైలశ్రీ, కార్యక్రమ సమన్వయకర్త ఎండీ అక్బర్ పాషా నిర్వహించారు. అతిథుల చేతులమీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

ముస్లింలు ఐక్యంగా ముందుకు సాగాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముస్లిం మైనార్టీలందరూ ఐక్యంగా ముందుకు సాగితేనే భవిష్యత్ ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాతబస్తీలోని షాజహూర్ ముసాఫిర్ ఖానా ప్రాంగణంలో ఆదివారం రాత్రి ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమావేశం జరిగింది. వివిధ జిల్లాలకు చెందిన ముస్లింలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు సంబంధించిన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రహీంఖాన్ మాట్లాడుతూ రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ముస్లిం ఐక్యవేదిక ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ముస్లింల సంక్షేమానికి ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేయడంతో పాటు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను సంరక్షించడంతో పాటు ఆస్తుల పరిరక్షణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉర్దూ స్కూల్లో కాలేజీలో ఏర్పాటు చేయాలని, హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు అహ్మద్ బాయ్, 13 జిల్లాలకు చెందిన ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రహీంఖాన్

ఒత్తిడిని జయించే ఆయుధం కార్టూన్లు

విజయవాడ కల్చరల్: ఒత్తిడిని జయించే ఆయుధం కార్టూన్లు అని సీనియర్ న్యాయవాది రవిప్రసాద్ అన్నారు. హాస్యానందం మాసపత్రిక ఆధ్వర్యంలో బాలోత్సవ్ భవన్‌లో గురువారం యనమండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఒకే ఒక చిత్రం ద్వారా అనంతమైన భావాన్ని చిత్రీకరించే ఆయుధం కార్టూన్ కళ అని చెప్పారు. ప్రముఖ కార్టూనిస్ట్ బాచి మాట్లాడుతూ యువతను కార్టూన్ల రంగంవైపు నడిపించడానికి పాఠశాలలోనూ, కళాశాలలోనూ వర్క్ షాప్‌లను నిర్వహిస్తామన్నారు. హాస్యానందం మాసపత్రిక సంపాదకుడు రాము మాట్లాడుతూ యువ కార్టూనిస్ట్‌లను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం ప్రముఖ కార్టూనిస్ట్ గోపాలకృష్ణను యనమండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి సార్మక పురస్కారంతో సత్కరించారు. కార్టూన్ పోటీ విజేతలకు తెలుగు సంస్కృత అకాడమీ సభ్యుడు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలు

ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన యాగశాలలో సరస్వతి హోమం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు లక్ష్మీ గణపతి విగ్రహం వద్ద ఉత్సవ మూర్తిని సరస్వతీదేవిగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు అమ్మ వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అర్చకులు చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ





